రాధాకృష్ణ శతకము

శ్రీరస్తు

రాధాకృష్ణశతకము.

ఇది

అల్లమరాజు సోమకవిచే

రచియింపఁబడి

మహారాజశ్రీ కోటగిరి వేంకటరాయణింగారి

ద్రవ్యసహాయమున

పిఠాపురమునందలి

శ్రీ విద్వజ్జన మనోరంజనీ ముద్రాక్షరశాలయందు
ముద్రించి ప్రకటింపఁబడియె.

1913.

వెల రు 0-1-0.

శ్రీరస్తు.

రాధాకృష్ణశతకము.

ఇది

అల్లమరాజు సోమకవిచే

రచియింపఁబడి

మహారాజశ్రీ కోటగిరి వేంకటరాయణింగారి

ద్రవ్యసహాయమున

పిఠాపురమునందలి

శ్రీ విద్వజ్జన మనోరంజనీ ముద్రాక్షరశాలయందు

ముద్రింపించి ప్రకటింపఁబడియె.

1913.

తే.గీ. కోటగిరివంశ కలశాబ్ధి కుముదసఖుఁడు
మహితగుణుఁడు చిన్నారాయమణికుమారుఁ
డైన వేంకటరాయండు హర్షమెసఁగ
ముద్రను వహింపఁజేసె నీపుస్తకంబు.



శ్రీరస్తు.

రాధాకృష్ణశతకము.

కందములు.

శ్రీకరుఁడవు కరుణార
త్నాకరుఁడవు భక్త జీవనాధారుఁడవున్
లోకైక విభుఁడవగునినుఁ
బ్రాకటముగఁ బ్రస్తుతింతు రాధాకృష్ణా.

మాయాతీతుఁడ వఖిలా
మ్నాయాంత నిరూపితుఁడవు మహనీయ యశ
శ్శ్రీయుతచరిత్రుఁడవు భ
ద్రాయిత మూర్తివనితలఁతు రాధాకృష్ణా. 2

భవదీయమహత్త్వము మా
నవకోటికిఁ దెలియవశమె నాళీకభవా
భవవేద్యమయ్యెడు సుధా
ర్ణవశయనా దనుజహరణ రాధాకృష్ణా. 3

వింతలు నీచరితంబులు
వింతలు నీగుణములెల్ల వినుతింపంగా
వింతలు నీవిలసనములు
రంతవుగా గోపికలకు రాధాకృష్ణా. 4

తెలియక మూఢులు నిన్నుం
దలఁతురు సామాన్య నరువిధమ్మునఁగట చి
ద్విలసితపురుషుఁడవని వా
రలకుఁ జ్ఞానంబునిడుము రాధాకృష్ణా. 5

నావికుఁడు నావనడిపిన
కైవడి జీవాత్మరూపకలితుఁడవై దే
హావాసత దేహంబును
బ్రావీణ్యమున నడిపెదవు రాధాకృష్ణా. 6

అమృత మనామయ మచ్యుత
మమలం బజరం బనంతమనఘం బవిక
ల్పము నక్షరమగుచున్న ప
రమతత్త్వమ వీవకావె రాధాకృష్ణా. 7

నీవు విరాడ్రూపుఁడవై
యా వైకుంఠంబునందు నలరారెదవో
దేవా వినతులొనర్చెద
రావా ననుఁ గరుణఁ బ్రోవ రాధాకృష్ణా. 8

దురితారణ్యకుఠారము
సురుచిర కైవల్యసౌధ సోపానంబున్
నరజన్మపావనంబు
ర్వరనీపదచింతనంబు రాధాకృష్ణా. 9

ముద్దులు మూటలఁగట్టుచు
నొద్దికఁ బరిపూర్ణశశికి నుద్దియయిన నీ
యుద్దీపిత ముఖకమలము
రద్దులు పొనఁగుచుఁగాత రాధాకృష్ణా. 10

మోహంబులు దెగి సర్వా
నేహంబుల మ్రొక్కు దాసనికరంబుల కు
త్సాహంబును భద్రం బక
రాహిత్యం బొసఁగె దీవు రాధాకృష్ణా. 11

దేహివి దేహప్రదుఁడవు
దేహాధారమవు సర్వదేహోపాధి
వ్యూహంబుల నారసి ని
ర్వాహకుఁడవు నీవయగుదు రాధాకృష్ణా. 12

మీదెఱుఁగక కాంతాపు
త్రాదులపై నాసఁగొలుపునాతనికిఁ దుదిన్
ఖేదంబు కలిమి జ్ఞప్తికి
రాదుసుమీ నీదుపేరు రాధాకృష్ణా. 13

అస్థిరము లైనసిరులకు
నాస్థంగొను జ్ఞానహీనులకటా సంసా
రస్థితు లిఁక నేమందును
బ్రస్థానవ్యథలునూపె రాధాకృష్ణా. 14

ఘనులు జితేంద్రియులు మునుల్
వనసీమల డాఁగినారు వరధర్మంబుల్
దనరవు కలికాలప్రవ
ర్తనము దురాధర్షమాయె రాధాకృష్ణా. 15

జయశీలుఁడవై కలఁగన్
జయమొసఁగితి వల్లసవ్యసాచికి యుష్మ
ద్దయగలుగ నెవ్వఁడిఁక ని
ర్భయపతన్ నివ్వటిలకుండు రాధాకృష్ణా. 16

దేహాభిమానబద్ధత
నోహోని తొఱఁగు జతనమానక జీవుం
డాహా తుదినిడుమవడున్
రాహువుచే విధుఁడువోలె రాధాకృష్ణా. 17

మోక్షంబు చేరువగును ము
ముక్షువులకు నిఖిలకర్మములు విడి విగతా
పేక్షులగుచు నిన్ను జగ
దధ్యక్ష శరణంబునొంద రాధాకృష్ణా. 18

కలఁడు పరాత్పరుఁడొక్కఁడె
వలసిన రూపములుదాల్చి వర్తిలు నను ని
ష్ఫలుకుల కాద్యునిగా ని
ర్మల మగుడెందమునఁ దలఁతు రాధాకృష్ణా. 19

సృష్టిస్థితిలయములకున్
స్రష్టవు విశ్వంభరుఁడవు శర్వుఁడవయి సం
తుష్టిం జెందుచునుంటివి
ద్రష్టవుగద సర్వమునకు రాధాకృష్ణా. 20

ఎతఁడు భవదీయనామ
స్మృతి నిమిషంబేని చిత్తమిడఁ డాతనికిన్
శతవత్సరములు భువిలో
బ్రతికిన నేమిఫలముండు రాధాకృష్ణా. 21

భూతదయాపరతంత్రుఁడ
వైతనరెడు నీదు పదయుగాశ్రితుఁడయినన్
బూతచరిత్రుండగుచు ని
రాతంకపదంబునొందు రాధాకృష్ణా. 22

నిన్నుం బెక్కు తెఱంగుల
సన్నుతిఁ జేసినజనుండు సంసారపరి
క్లిన్నత పెడఁబాసి పిదపఁ
బ్రన్నని నీరూపమరయు రాధాకృష్ణా. 23

కొందఱుమహనీయులు భువి
యందునవర్తింతు రల్పులట్లుగ నీకనే
మందును వారిమహత్త్వముఁ
గ్రిందుగ నెన్నకొనవలయు రాధాకృష్ణా. 24

కాలక్షేపమొనర్తురు
బాలిశులు నిరర్థకమగుపనిపాటలచే
వాలాయము వారలకుఁ గ
రాళనిరయబాధలబ్బు రాధాకృష్ణా. 25

మాధవ గోవింద హరే
సాధుజనావన ముకుంద చక్రీ యనిసం
బోధించికొలుతు నాయప
రాధమ్ములు సైఁచుమయ్య రాధాకృష్ణా. 26

వినుతించెదఁ బూజించెద
వినిపించెద నీచరిత విశ్వంభరలో
జనపాలకసభల జనా
ర్దన భారము నీదె కావ రాధాకృష్ణా. 27

శతములుగ సహస్రములుగ
మతిలోఁ గోరికలుగలవు మానుగ నాకా
యతి సాలదెందులకు దు
ర్గతులఁ దూరీకరించు రాధాకృష్ణా. 28

రాజసమువీడి పెలుచనఁ
తేజోవంతులయి యతులు దివ్యజ్ఞాన
భ్రాజితులగుదురు నీకృప
రాజీవదళాయతాక్ష రాధాకృష్ణా. 29

పరుస మినుముసోఁకిన జా
తరూపమగుచందమునను దావక కరుణా
కరదృష్టి సోఁకినఁ దు
ర్నరుఁడుం బరిశుద్ధుఁడగును రాధాకృష్ణా. 30

శాంతజలంబుంగయికొని
స్వాంతంబునఁ గ్రోధవహ్నిఁ జల్లారిపి వేఁ
దాంతియగునతని కఖిల
భ్రాంతులు దెగుఁ దమకుఁదామె రాధాకృష్ణా. 31

జ్ఞాతికి సహనంబుండదు
స్వాతిశయాన్వితున కంచితాదరణము లే
దైతేహ్య పరాఙ్ముఖ దు
ర్జాతికి వినయంబునున్న రాధాకృష్ణా. 32

ఒకఁడు ధని యొకఁడు పండితుఁ
డొకఁడు నరాధిపుఁడు రోగయుక్తుఁ డొకండౌ
టకు నాదికారణము పూ
ర్వకృతంబగుకర్మగాదె రాధాకృష్ణా. 33

ఉపనిషదర్థంబులఁ దే
టపడున్ నీమహిమవిస్ఫుటంబుగ విబుధేం
ద్రపటల మందులకుం దో
రఁపు వేడుకలఁ వహించు రాధాకృష్ణా. 34

విమలమతిం బ్రాక్తన జ
న్మమునం దేనోమునోఁచినదియో పేర్మిం
గొమరునిగా నినుఁబడయఁగ
రమణీమణి యాయశోద రాధాకృష్ణా. 35

లలిఁ బిల్లనగ్రోవిని గో
కులమును గంజించి వేణుగోపాలుఁడవై
పొలుపొందినవాఁడవు ని
ర్దళితాఖిల పాపనిచయ రాధాకృష్ణా. 36

కవితంగల సారస్యము
కవివరునకుఁ దెలియు జలధిగాంభీర్యము మం
ధవసుంధరాధరమునకుఁ
బ్రవిశదమివి నీకుఁ దెలియు రాధాకృష్ణా. 37

అర్థార్జనపరులయి పర
మార్గవిచారణముసేయ కనుచితపదవిన్
వార్ధుషికులు చరియింతురు
పార్థింపఁగ బుద్ధినిడుము రాధాకృష్ణా. 38

మలమూత్రజుగుప్సిత తను
వులపై ప్రేముడులు దొట్టిపురుషులు యువతుల్
మెలఁగుదు రన్యోన్యము వా
రలనడువడు లద్భుతములు రాధాకృష్ణా. 39

చిల్లువడినఘటమున జల
మెల్లందఱుఁగుగతి నాయు వేఁపొద్దునోగిన్
జెల్లువడుచుండుఁ బ్రాణికిఁ
బ్రల్లదు లిదిగానరకట రాధాకృష్ణా. 40

పాయక భవదీయధ్యా
నాయత్తత మసలునట్టు లస్మన్మతికా
ప్యాయనతర బోధనిడుము
పాయికమదెసూవె నాకు రాధాకృష్ణా. 41

లీలామానుషవిగ్రహ
లాలిత గోపాంగనావిలాస విభాస్వ
త్కేళీవినోదముఁ గంటివి
ప్రాలేయనగేంద్రధీర రాధాకృష్ణా. 42

రయమునఁ జన మానవులకు
రయిళులు సైకలులు నబ్బురఁపు మోటారుల్
దయివారె యుష్మదిచ్ఛా
ప్రియుతము లీసాధనములు రాధాకృష్ణా. 43

జననంబని మరణంబని
తనువున కీగతులొనర్చి దాఁచఁగ నేలా
ఘనతరతత్త్వము నీవ
ర్ణనలకుఁ బొడకట్టనిమ్ము రాధాకృష్ణా. 44

దీనుఁడ నన్నుంగాచుట
మానితగుణుఁడవగు నీకు మంచిపనియ కా
దేని బిరానవచింపఁగ
రానేరము లెంచవలదు రాధాకృష్ణా. 45

కామముఁ గ్రోధము లోభము
వ్యామోహంబును మదంబు నలమాత్సర్యం
బేమర కాత్మఁగలఁచు సం
గ్రామంబున రిపులువోలె రాధాకృష్ణా. 46

అహరహము నీదుసేవా
స్పృహతోవర్తిల్లు నాతఁ డిహపరసౌఖ్యో
ద్వహుఁడయి వెలుగొందు నవ
గ్రహములలో నినుఁడువోలె రాధాకృష్ణా. 47

అఱువదినాలుగువిద్యలు
గఱచితి సాందీపునొద్దఁ గడువింతయు దే
డ్తైఱ నేర్వవలయునే నే
ర్పరి వఖిలజ్ఞుఁడవు నీవు రాధాకృష్ణా. 48

వేసరక యహోరాత్ర వి
భాసితులయి యంబరమున భానుశశాంకుల్
నీసత్ప్రితాపయశములు
దా్రిసము ప్రోఁజూపుచుండిరి రాధాకృష్ణా. 49

నమ్మితి నీపదకమలము
నమ్మితి నీభక్తజన సనాతనబోధల్
నమ్మితి నిన్నే మది నే
రమ్ములు సైఁచుమిఁక దేవ రాధాకృష్ణా. 50

యోగాభ్యాసవశమ్మున
యోగులు సంశుద్ధినొందియున్నపుడు మహా
భాగత నప్పుణ్యులకు వి
రాగివిగాఁ దోఁచెదీవు రాధాకృష్ణా. 51

పానుపట యనంతుఁడు విన
తానందనుఁ డెన్నఁదగిన తత్తడియట వి
జ్ఞానానందుఁడవట ని
ర్వాణము దయసేయవేల రాధాకృష్ణా. 52

మొదట వివాహంబని యా
పిదపన్ సంతతినిగూర్చి ప్రేముడి పురికొ
ల్పెద వేమి మోక్షమార్గ
ప్రదర్శివగుమర్త్య మాకు రాధాకృష్ణా. 53

కురరము క్రియ వాపోవుచుఁ
బరమేశ్వరుఁడవగునిన్నుఁ బ్రస్తుతిసేయన్
మొరవినకే యెడనో ని
ర్భరతం గొనియుండఁదగునె రాధాకృష్ణా. 54

చలి యెండ నీరు వట్టా
కలి నిద్రియటంచు నెన్నొ కల్పించితివా
నిల నవి శరీరములకుం
బ్రళయంబులు దేకయున్నె రాధాకృష్ణా. 55

ప్రకృతి వికృతులం బొరయక
యకలంకంబగుచు దేహమందు వెలుఁగు నా
త్మకు నీచిద్రూపముఁ దా
రకముగఁ జూపట్టనిమ్ము రాధాకృష్ణా. 56

ఉరుతర సంసరణాంబుధి
తరణోపాయము బొకండె తావక నామ
స్మరణం బెల్లరకును నా
ర్తరుజాపహ సూర్యతేజ రాధాకృష్ణా. 57

పాపవిదారివి ధర్మ
స్థాపనదక్షుఁడవు దుష్ట దానవమర్మ
క్షేపకుఁడవు నినుఁ బొగడదు
రాపవిపద్భయము వాయు రాధాకృష్ణా. 58

భవదాజ్ఞా వశవర్తులు
సవితృనిశానేతృ ధాతృ సంక్రందనము
ఖ్య విబుధకోటులు సప్తా
ర్ణవములుఁ గులపర్వతములు రాధాకృష్ణా. 59

సురగరుడోరగ విద్యా
ధరకిన్నర యక్షవరులు తగు నీదు యశో
త్కరముం గీర్తింతురు గా
త్రిరచిత సంగీతఫణితి రాధాకృష్ణా. 60

మొసలి గజేంద్రునిబట్టిన
వెసఁ జక్రముచేతఁ దునిమి విడిపించితివా
యసదృశ దాక్షిణ్య దయా
రసభావము లుప్పతిల్ల రాధాకృష్ణా. 61

వాలాయంబీ నామది
గాలినిడిన దీపమట్లు గదుఁ జంచల మీ
వేలాగున సుస్థిరతం
గ్రాలఁగఁ జేసెదవొ సామి రాధాకృష్ణా. 62

ఎంత నినువేడుకొన్న ర
వంతయు నీమనసు కరుగ దకటా నాపై
పంతంబా స్వామీ య
శ్రాంతంబు భజింపుచుండ రాధాకృష్ణా. 63

మాయాప్రపంచ ఘటనో
పాయంబు వహించి భక్తపాలనదీక్షం
బాయవు నీనేర్పనులు
వ్రాయుటకు వశంబె మాకు రాధాకృష్ణా. 64

పుడిసెడు పృథుకంబులుగొని
తడయక ధనికునిగఁ జేసి తనిపితివి ప్రశాం
తుఁడగు కుచేలుని హిత
మేర్పడగను సద్గుణసనాథ రాధాకృష్ణా. 65

మును మార్కండేయమహా
ముని సంవర్తాంబురాశి పొంగినదై యుం
డినపు డజాండము నీయుద
ర నివిష్టంబగుట కనఁడె రాధాకృష్ణా. 66

శైలంబుల జలధారలు
జాలుకొనుట నీరదములు జడివానలచే
నేలం దడుపుటయును ధా
రాళంబిది నీదుమహిమ రాధాకృష్ణా. 67

దేవేంద్ర శిలావృష్టికి
గోవర్ధన పర్వతంబు గొడుగా యెఁగదే
తావక హస్తంబున కై
రావణనిభకీర్తిధామ రాధాకృష్ణా. 68

చతురంభోధి పరీత
క్షితికిం బ్రభువగుట నరుఁడు కేవలము మహో
న్నతమగు నీయంశమునన్
బ్రతిపాదింపఁబడి గాదె రాధాకృష్ణా. 69

కమలంబులుఁ గలువలు దివ
సమణి సుధాకరమరీచి సంస్పృష్టివికా
సముఁ బొందుచునుంట విచి
త్రములివి నీసృష్టియందు రాధాకృష్ణా. 70

ఏమని నినుఁ గొనియాడిన
నీమదికిం బ్రీతియగునో నేరనివాఁడన్
జేమంబునఁ బ్రోవుము సు
త్రామార్చిత పాదపద్మ రాధాకృష్ణా. 71

దాసానుదాసులయి పే
ర్వాసిగన నీకు మ్రొక్కువారలకు మహో
ల్లాసంబులు గలిగింతువు
రాసక్రీడావినోద రాధాకృష్ణా. 72

అతుల తపోనియమగరి
ష్ఠతల వివిక్తప్రదేశ సంచార విరా
జితులయి జితేంద్రియులౌ నీ
వ్రతులు సదా నినుఁ దలంత్రు రాధాకృష్ణా. 73

కొండగుహ వెడలి ముచికుం
దుండనుముని వెలికివచ్చి తోయజదళనే
త్రుండ వగు నిను ద్రిలోకభ
రండుఁడవని తెలిసికొనఁడె రాధాకృష్ణా. 74

మృగతృష్ణఁబోని యాశం
దగిలి చరించుచు నరుండు దన ముందటి కా
లగతిం గననేరండ
ఖగవాహన శేషశయన రాధాకృష్ణా. 75

క్రూరాత్ము జరాసంధు స
మీరజుచే నిహతుఁ జేసి మించినదయతోఁ
గారాగారవిపన్న ధ
రారమణులఁ గాచినావు రాధాకృష్ణా. 76

ఐలబిలభటుఁడు గోప
స్త్రీలంగొని యుత్తరంపుదెసఁ బరువఁగ న
బ్బాలిశువధించి మౌళిం
గ్రాలుమణిం గొంటివీవు రాధాకృష్ణా. 77

దితిసుతభయ విహ్వలులై
ధృతిచెడి నినుశరణమంద దేవతలకు ని
చ్చితి వభయహస్తము నుదా
రత నవతారంబులెత్తి రాధాకృష్ణా. 78

అంధునకు దివ్యదృష్టిని
సంధించితి ద్రుపదసుతకు సభలో నాప
ద్బాంధవుఁడవైతివీవె ప
రంధాముఁడవనితలంతు రాధాకృష్ణా. 79

ఎవ్వనిమన మెట్టిదియో
యెవ్వాఁ డేలాటివాఁడో యెఱుగుదు వీవ్వా
యవ్వా నీదుమహత్త్వము
రవ్వంతయుఁ దెలియనీవు రాధాకృష్ణా. 80

ఉపకారమొనర్చితినని
విపరీతోక్తులనుబల్కి వృథగా నాత్మన్
దపియింపఁ జేసెనొకఁడు ని
రపరాధుఁడనైన నన్ను రాధాకృష్ణా. 81

గుణవంతుని తులువ తెగడ
గుణములు మఱిహెచ్చుగాని కొఱఁతవడయవు
ల్బణముగఁ బుటములువెట్టినఁ
బ్రిణుతాభంగనదెపసిఁడి రాధాకృష్ణా. 82

వినరాని దురుక్తులువ
ల్కిన శిశుపాలునివధించి కేవల దైవం
బన నీతఁడె యనుసంకీ
ర్తనములచే వెలసినావు రాధాకృష్ణా. 83

ఏవాఁడెదిగోరినినుం
గైవారము సేయునట్టి ఘనునకు నిజచే
తోవాంఛితమొనగూర్తువు
త్రైవిష్టపతరువుమాడ్కి రాధాకృష్ణా. 84

అరవిందనిభంబగు నీ
చరణంబున గంగవొడమి సర్వజ్ఞశిరో
పరివాసినియై దివిను
ర్వరనుం బావనమొనర్చె రాధాకృష్ణా. 85

అసదృశగుణరత్నసుధా
రసరాశివి వేణునాద రసికుండవునై
మొసఁగెడి నిన్నుంబొగడుట
రసనపవిత్రంబుఁజెందె రాధాకృష్ణా. 86

వయసు నొకకొంతగడిచెను
మెయికి దార్ఢ్యంబు మెల్లమెల్లనఁ దసలో
లయమందసాఁగె నిఁక నా
రయ నీవే దిక్కునాకు రాధాకృష్ణా. 87

భవదీయానుగ్రహమున
భువిలోఁ బండితజనంబు భూరి యశోగౌ
రవములఁ బ్రసిద్ధికెక్కును
రవిసంకాశప్రతాప రాధాకృష్ణా. 88

బహుజన్మతరంగాకుల
మిహ వాంఛామకరగణము మృగదృక్సమణీ
సహితము భవాబ్ధిదాఁటఁగ
రహి నేరికి శక్యమౌను రాధాకృష్ణా. 89

కొన్నిదినంబులు మేలయి
కొన్నిదినము లంగలార్పఁ గూర్చెడు నవియై
యెన్నంగ జరుగుచుండుం
గ్రన్ననఁ బ్రాణులక దేమొ రాధాకృష్ణా. 90

చెఁదవు నారకబాధలు
చెందవు శాత్రవులకపటచేష్టితములు నీ
యందు మహాభక్తిరసము
గ్రిందుకొనిన సజ్జనులకు రాధాకృష్ణా. 91

ఏవేల్పునకు నమస్కృతి
గావించిన నీకుఁ జెందు గగననిపాతాం
భోవర్గంబెల్లను బా
రావారముఁ జేరుకరణి రాధాకృష్ణా. 92

మస్తకమున శిఖిపింఛ ము
రస్తలమునఁ గౌస్తుభంబు రాజిలు నుదుటన్
గస్తురి బొట్టుందగు నినుఁ
బ్రస్తుతిఁ జేసెద సతంబు రాధాకృష్ణా. 93

ఒరులను దూషింపక తా
నొరులవలన నిందవడయ కుత్తమబుద్ధిన్
జరియించువాఁడెపో శా
స్త్రరహస్యంబెఱుఁగు జాణ రాధాకృష్ణా. 94

తానెచ్చోట నెటున్నను
సానందుండగుచుఁ బదుగురాకర్ణింపన్
గానఫణితి నినుఁబాడినఁ
బ్రాణమునకు హాయినిడుదు రాధాకృష్ణా. 95

పాపములఁ బారఁదోలియు
నాపద లెడబాపి మిగుల నక్కటికమునన్
గాపాడెదవని నమ్మితిఁ
బ్రాపుగ నీపదయుగంబు రాధాకృష్ణా. 96

ఎన్నిభవము లిలఁగంటినొ
యెన్నాళ్లీలీలఁ బుట్టియు నెత్తవలయునో
యన్నా తెలియఁగరాదు శ
రన్నళినదళాయతాక్ష రాధాకృష్ణా. 97

క్రీడార్థనిర్మితములయి
పోడిమి వెలయంగనీకు భువనము లెల్లన్
జూడందగియుండుటను వి
రాడగ్రేసరుఁడవీవు రాధాకృష్ణా. 98

ధనలోపమునఁ గవీంద్రులు
ధనవంతులఁ జేరి బహువిధమ్ముల వినుతుల్
వొనరింతు రేలొకో వివ
ర్ధనుఁడవు నీవగుచునుండ రాధాకృష్ణా. 99

చెడని పదార్థము వ్రాలెం
బుడమినరుఁడు చేసినట్టి పుణ్యంబు దిగం
బడ కిహపరసుఖముల కే
ర్పడు నదియే కారణముగ రాధాకృష్ణా. 100

ద్వారవతీపురజనములు
చేరి భజింపంగ నిష్టసిద్ధులనిడుచున్
ధీరుఁడవై వెలసితివౌ
రా రాజన్మహిమతోడ రాధాకృష్ణా. 101

శతకందపద్యములతో
శతకంబురచించి నీకొసంగితి రజనీ
పతి కొక్కనూలిపోఁగనఁ
బ్రతిభం గైకొనుము దేవ రాధాకృష్ణా. 102

క్షమ శాలివాహనశకము
సముద్రగుణకరీందుసంఖ్య జరుగఁ బరీధా
విమహాబ్ద మాఘసితపౌ
ర్ణమ కీశతకంబు ముగిసె రాధాకృష్ణా. 103

కలిత కవిత్వకళాపు
ష్కులుఁ డల్లమరాజు సోమకవి యీపాత్రం
బెలమిరచించెఁ జమువువా
రలకుఁ ముదమావహిల్ల రాధాకృష్ణా. 104

మంగళ మంగజజనకా
మంగళము మునీంద్రపూజ్య మానపదాబ్జా
మంగళము విహంగపతితు
రంగా మంగళము నీకు రాధాకృష్ణా. 105

రాధాకృష్ణశతకము

సమాప్తము.

శ్రీకృష్ణార్పణమస్తు.

V. M. R. Press.

లలితచంద్రహాసము.

ఆంధ్రప్రచారిణీగ్రంథనిలయమునఁ దృతీయ పుష్పముగ వెలువడిన చక్కని నవల. ఇందలికథ మిగులరమణీయము. శృంగారకరుణారసపూరితము. చక్కని కాలికోబైండుగల ప్రతి 1 టి వెల రు 0-14-0 లు.

వలయువారు

మేనేజరు,

విద్వజ్జన మనోరంజని ప్రస్,

పిఠాపురము

వ్రాయవలయును.